క్లుప్తంగా

'పది' అంతర్గత పరీక్ష మార్కుల పరిశీలన


అమీనాబాద్ జెడ్పీహెచ్‌ఎస్‌లో అంతర్గత పరీక్ష మార్కులను పరిశీలిస్తున్న తనిఖీ బృందం

అనంతగిరి : మండల వ్యాప్తంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థుల అంతర్గత పరీక్ష మార్కులను శనివారం వెరిఫికేషన్ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వెరిఫికేషన్ టీం లీడర్ దొంగరి లక్ష్మీనరసయ్య మాట్లాడతూ.. అమీనాబాద్, పాలారం, త్రిపురవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో అంతర్గత మార్కులను పరిశీలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వెరిఫికేషన్ టీం మెంబర్లు పానుగోటి కోటయ్య, వీరరెడ్డి, కనకారావు, రఫీ, హెచ్‌ఎం పందిరి సుజాత, మిర్యాల వెంకటయ్య, ఉపాధ్యాయులు శంకుంతల, రజియా, శ్రీను, హరినాథ్, గప్పార్, చందర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

సాయిమందిరానికి ఉత్సవ విగ్రహం అందజేత


అన్నదానం నిర్వహిస్తున్న దాతలు

మునగాల : మండల కేంద్రం శివారులోని శ్రీహరిహరసుత అయ్యప్ప ఆలయ ప్రాంగణంలో గల షిర్డీసాయి మందిరానికి షిర్డీసాయిబాబా ఉత్సవమూర్తి విగ్రహాన్ని మండల కేంద్రానికి చెందిన సింగిరెడ్డి శ్రీనివాసరెడ్డి –జ్యోతి దంపతులు శనివారం అందజేశారు. అదేవిధంగా మండల కేంద్రానికి చెందిన పెనుగొండ వెంకటచలపతి –సునీత దంపతులు కానుకల హుండీని సమర్పించారు. అనంతరం సింగిరెడ్డి శ్రీనివాసరెడ్డి దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సాయిమందిరం వ్యవస్థాపకులు దేవినేని సీతారామయ్య దంపతులు, నిర్వాహకులు దేవనేని రవికుమార్ పాల్గొన్నారు.

ఆక్రమణలను తొలగించాలి


ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగించాలని సూచిస్తున్న ఎస్‌ఐ రవీందర్‌నాయక్

నేరేడుచర్ల : జడ్చర్ల– కోదాడ జాతీయ ప్రధాన రహదారికి ఇరువైపులా ఫుట్‌పాత్ ఆక్రమించుకొని దుకాణాలు ఏర్పాటు చేసుకున్న వారు స్వచ్ఛందంగా తొలగించాలని నేరేడుచర్ల ఎస్‌ఐ రవీందర్‌నాయక్ అన్నారు. శనివారం నేరేడుచర్లలో ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసిన దుకాణాలను తొలగించాలని నిర్వాహకులకు సూచించి మాట్లాడారు. ఫుట్‌పాత్ ఆక్రమణతో వాహనదారులు, పాదాచారులు ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. మున్సిపల్ అధికారులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

మట్టి రోడ్డుకు స్వచ్ఛందంగా మరమ్మతులు


నారాయణపురం నుంచి జాతీయ రహదారిని కలిపే రోడ్డుకు మరమ్మతులు చేస్తున్న దృశ్యం

చిలుకూరు : మండలంలోని నారాయణపురం గ్రామం నుంచి క్రషర్ మిల్లు, కోదాడ – జడ్చర్ల జాతీయ రహదారిని కలిపే రోడ్డు అధ్వానంగా మారింది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో శనివారం దేవరం సైదిరెడ్డి ఫౌండేషన్ (డీఎస్‌ఆర్) చైర్మన్, ఆల్ట్రా పెయింట్స్ ఎండీ సైదిరెడ్డి.. రోడ్డుకు ఇరుపక్కల కంపచెట్లు తొలగించి, మట్టి పోసి చదును చేయించి తాత్కాలిక మరమ్మతులు చేయించారు. దీంతో గ్రామస్తులు డీఎస్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం

నడిగూడెం : ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండొచ్చని పలువురు ధ్యాన నిపుణులు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ధ్యానంపై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ భవురిశెట్టి వెంకటరత్నం, మోత్కూరి శ్రీనివాస్, వందనపు సూరిబాబు, గజ్జి అప్పారావు, అనంతుల కృష్ణయ్య, కన్నెబోయిన వెంకన్న, మల్లెల వెంకన్న, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మమ్మ మృతికి సంతాపం


లక్ష్మమ్మ (ఫైల్)

చిలుకూరు : చిలుకూరు గ్రామానికి చెందిన స్వాంతత్ర్య సమరయోధుడు బాలేబోయిన పుల్లయ్య సతీమణి లక్ష్మమ్మ (85) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతి పట్ల సీపీఐ నాయకులు, అఖిల పక్ష నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

సేవాలాల్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

కోదాడ : గిరిజన జాతి అభివృద్ధి కోసం జీవితాన్ని త్యాగం చేసిన సంత్ సేవాలాల్‌ను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కోదాడ ఆర్డీఓ సీహెచ్. సూర్యానారాయణ కోరారు. శనివారం కోదాడలో నిర్వహించిన సంత్ సేవాలాల్ 286వ జయంతి వేడుకలలో ఆర్డీఓ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ, కాంగ్రెస్ నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, సుధీర్ తహసీల్దార్లు వాజీద్, హిమబిందు, సరిత, డాక్టర్ దశరథనాయక్, రాంచందర్‌రావు, బాబునాయక్, రవినాయక్, సైదానాయక్, రాజునాయక్, నందలాల్‌నాయక్, హజీనాయక్, హనుమానాయక్, రాము, భావసింగ్, రఘు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ మహారాజ్‌కు నివాళి

నేరేడుచర్ల : గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని శనివారం నేరేడుచర్లలో బీఆర్‌ఎస్ పార్టీ ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు లావూడ్యా శ్రీనునాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ చిత్రపటానికి నేరేడుచర్ల ఎస్‌ఐ రవీందర్ నాయక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు మాలోతు శంకర్ నాయక్, అభినాయక్, శ్రీరామ్‌నాయక్, బాలకృష్ణ, వినయ్, కిరణ్, హరి తదితరులు ఉన్నారు.


కోదాడ : సేవాలాల్ జయంతి వేడుకలో మాట్లాడుతున్న ఆర్డీఓ సూర్యనారాయణ

లుంబాతండాలో..

గరిడేపల్లి : మండలంలోని లుంబా తండాలో సేవాలాల్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో జీవించాలని భోగ్ బండారో కార్యక్రమం నిర్వహించారు. గుగులోతు కృష్ణనాయక్, బాబునాయక్, రాంబాబు, ఫుల్‌సింగ్, శ్రీను, నాగు, సైదా, కుర్మా, రవి, సోమ్లా, బాబు, సైదా, నాగు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంఘం ఆధ్వర్యంలో..

మఠంపల్లి : మండల కేంద్రంలో సేవాలాల్ జయంతి వేడుకలను శనివారం తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాండునాయక్, జిల్లా అధ్యక్షుడు బాలునాయక్, నాయకులు స్వామినాయక్, సూర్యనాయక్, రాముడునాయక్, గన్యానాయక్, రాము,


నేరేడుచర్ల : సేవాలాల్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎస్‌ఐ రవీందర్‌నాయక్, నాయకులు

వీరన్న, రమేష్, కొండలు తదితరులు పాల్గొన్నారు.

బాడవాతండాలో..

మండలంలోని బాడవాతండాలో గల ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం సేవాలాల్ జయంతిని మాజీ జెడ్పీటీసీ బానోతు జగన్‌నాయక్, భారతి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నిర్వహించారు. ఆలయంలో పూజారి బానోతు తావూరియానాయక్ భోగ్ భండారో పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ బానోతు శ్రీను నాయక్, దేవానాయక్, భీకానాయక్, సైదానాయక్, ధర్మినీబాయి, లక్ష్మీబాయి, తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌లో..

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో సంత్ శ్రీ సేవాలాల్ జయంతిని శనివారం నిర్వహించారు. సేవాలాల్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ బాలాజీ, శంభిరెడ్డి, రాములు, ఉద్దండు, రాజు, హనుమాన్, శ్రీను పాల్గొన్నారు.


మఠంపల్లి : బాడవాతండాలో..


మఠంపల్లిలో..


గరిడేపల్లి : లుంబాతండాలో..

హామీల అమలులో ప్రభుత్వం విఫలం


వృక్షార్చన వాల్ పోస్టర్ విడుదల చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

నేరేడుచర్ల : ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు ఆరోపించారు. శనివారం నేరేడుచర్లలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో రుణమాఫీ కాక, రైతు భరోసా జమ కాక అనేకమంది రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని, ఇచ్చిన హామీలపై జిల్లా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పందించాలన్నారు.

వృక్షార్చనను విజయవంతం చేయాలి

మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఈ నెల 17న చేపట్టబోయే వృక్షార్చన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు కోరారు. శనివారం నేరేడుచర్లలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో హరితసేన అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇంజమూరి రాజేష్ ఆధ్వర్యంలో వృక్షార్చన వాల్ పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, బీఆర్‌ఎస్ నాయకులు చెన్నబోయిన సైదులు, చిత్తలూరి సైదులు, ఎల్లబోయిన లింగయ్య, రాపోలు నవీన్‌కుమార్, గుర్రం మార్కండేయ, లావూడ్యా శ్రీనునాయక్, హుస్సేన్, పిచ్చిరెడ్డి, సైదిరెడ్డి, రాజేష్, సుదర్శన్, శ్రీను, శంకర్ తదితరులు ఉన్నారు.

సీతారామచంద్రస్వామి ఊరేగింపు


పాల్గొన్న ఆలయ ఈఓ, అర్చకులు, భక్తులు

హుజూర్‌నగర్ : పట్టణంలో సీతారామచంద్రస్వామి ఊరేగింపును శనివారం సాయంత్రం వైభవంగా నిర్వహించారు. ఫణిగిరి గట్టుపై ఉన్న శ్రీసీతారామ చంద్రస్వామి.. కల్యాణోత్సవాల అనంతరం వివిధ వాహనాలపై పట్టణానికి వేంచేశారు. ఈ సందర్భంగా భక్తులే బోయలుగా ఆలయానికి చేర్చారు. అనవతరం భక్తులు ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలలో స్వామి, అమ్మవార్లను ఉంచి రాత్రి పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. ఆలయ ఈఓ, స్థానాచార్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

నల్లబండగూడెంలో ఎడ్ల పందేలు ప్రారంభం

కోదాడ : మండలంలోని నల్లబండగూడెం వద్ద లింగమంతుల (చిన్నగట్టు) జాతరను పురస్కరించుకొని గ్రామంలో నిర్వహిస్తున్న ఎడ్ల పందేలను శనివారం డీసీసీబీ మాజీ అధ్యక్షుడు ముత్తవరపు పాండురంగారావు ప్రారంభించారు. ఈ సందర్భంఆ ఆయన మాట్లాడుతూ.. సంస్కృతి, సంప్రదాయలను రక్షించుకోవాలన్నారు. కార్యక్రమంలో తూమాటి వరప్రసాద రెడ్డి, ఇర్ల సీతారాంరెడ్డి, అమరనాయిని వెంకటేశ్వరరావు, లక్ష్మణరావు, రూరల్ ఎస్ఐ అనిల్‌రెడ్డి, యరమాల బెంజిమెన్, ముండ్ర శివరామకృష్ణ, క్రాంతికుమార్, శరభయ్య, రంగారావు, నల్లపాటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.


ఎడ్ల పందేలను ప్రారంభిస్తున్న పాండురంగారావు

సైబర్ మోసాలపై అవగాహన

హుజూర్‌నగర్ : విద్యార్థులు డ్రగ్స్, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ అంతిరెడ్డి అన్నారు. శనివారం చింతలపాలెం మండలం దొండపాడులో జువారి సిమెంట్ వారి డీఏవీ శ్రీవిష్ణు విద్యానికేతన్‌పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్ పై పోలీసు కళాబృందం ఆట, పాటలతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం, హెచ్‌సీ, పీసీలు, పోలీస్ కళాబృందం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్హులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి


సమావేశంలో మాట్లాడుతున్న మల్లు లక్ష్మి

హుజూర్‌నగర్: అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం హుజూర్‌నగర్‌లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రతి పేదవాడికి ఇల్లు అందేలా చూడాలన్నారు. హుజూర్‌నగర్‌లో నాలుగు వేలకుపైగా ఇళ్లులేని నిరుపేద కుటుంబాలు ఉన్నాయని వారందరికీ రామస్వామి గట్టు వద్ద నిర్మిస్తున్న ఇళ్లను డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లుగా మార్చి ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు వ్యతిరేకంగా ఉందని, వెంటనే బడ్జెట్‌ను సవరించాలన్నారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు నాగారపు పాండు, పల్లె వెంకటరెడ్డి, డి.బ్రహ్మం, వి.సైదులు, వెంకటచంద్ర, జ్యోతి, త్రివేణి, పి.హుస్సేన్, మురళి, వెంకటనారాయణ, లింగమ్మ, వీరమల్లు, నాగమణి, వెంకటి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

గ్యారంటీలు అమలు చేయాలి

కోదాడరూరల్ : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య అన్నారు. ఈమేరకు ఈ నెల 20 పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బహిరంగ సభ పోస్టర్‌ను శనివారం పట్టణంలోని లాల్ బంగ్లాలో ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి నరసింమారావు, అలుగుబెల్లి సత్యనారాయణరెడ్డి, మేకల కనకరావు, అంజయ్య, అనిల్, విజయ్, కొండయ్య ఉన్నారు.

శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం

మఠంపల్లి: మట్టపల్లి క్షేత్రంలో శనివారం శ్రీరాజ్యలక్ష్మీ చెంచులక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశేష పూజలు, నిత్యహోమం, పంచామృతాభిషేకం, అర్చనలు చేపట్టారు. అనంతరం స్వామి అమ్మవార్లను వధూవరులుగా అలంకరించి ఎదుర్కోలు మహోత్సవం నిర్వహించారు. ఆ తర్వాత మాంగళ్యధారణ, తలంబ్రాలతో కల్యాణతంతు పూర్తిచేశారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈఓ నవీన్‌కుమార్, అర్చకులు టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శేషగిరిరావు, భక్తులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా రోడ్డుపై మట్టి


జాన్‌పహాడ్ వద్ద రోడ్డుపై పేరుకుపోయిన మట్టి

పాలకవీడు : మండలంలోని జాన్‌పహాడ్ గ్రామ సమీపంలోని మఠంపల్లి, పాలకవీడు రోడ్డు క్రాసింగ్ వద్ద మట్టి పేరుకుపోయి రోడ్డు ప్రమాదకరంగా మారింది. గత వేసవి సీజన్‌లో రోడ్డు పక్కనే ఉన్న చెరువు మట్టిని తరలించే క్రమంలో రోడ్లపై పడిన మట్టి పడింది. దీంతో భారీ వాహనాలు వెళ్తున్న సమయంలో విపరీతంగా దుమ్ము లేసి వెనుక నుంచి వచ్చే వాహనదారులకు రోడ్డు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. మండలంలోని వివిధ గ్రామాల్లో చెరువు మట్టి తోలకంతో రోడ్లపై అంతటా ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో మూలమలుపుల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున సంబంధిత అధికారులు స్పందించి రోడ్లను శుభ్రం చేయించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నడిగూడెం : విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించనున్నందున నడిగూడెం మండల కేంద్రంలో ఆదివారం ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ కె.సైదయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఉత్సవాలు 15 రోజులు జరుపుకోవాలి

గరిడేపల్లి : మండలంలో గిరిజన తండాల్లో శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను 15 రోజుల పాటు నిర్వహించుకోవాలని సేవాలాల్ మండల అధ్యక్షుడు గుగులోతు సందీప్‌నాయక్ కోరారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గిరిజన తండాల్లో భోగ్ బండారో కార్యక్రమాలు జరుపుకోవాలని అన్నారు.

పీఏసీఎస్‌ల గడువు పెంపు హర్షణీయం

కోదాడ : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలకమండళ్ల పదవీ కాలం గడువును ఆరు నెలల పాటు పెంచడం పట్ల కోదాడ నియోజకవర్గ పీఏసీఎస్‌ల చైర్మన్లు హర్షం వ్యక్తం చేశారు. శనివారం కోదాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో చైర్మన్లు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఓ.శ్రీనివాసరెడ్డి, కొండ సైదయ్య, నంబూరి సూర్యం, డేగ బాబు, నలజాల శ్రీనివాసరావు, రవీందర్‌రెడ్డి, కొల్లు రామారావు, కొత్త రఘుపతి, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి బియ్యం అందజేత

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన మాతంగి కీర్తన ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కీర్తనది పేద కుటుంబం కావడంతో ఆమె దశదిన ఖర్మ కార్యక్రమానికి హుజూర్‌నగర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్ శనివారం 50 కేజీల బియ్యం అందజేశారు. ఆయన వెంట బాధిత కుటుంబ సభ్యులు, యువకులు ఉన్నారు.

ఘనంగా న్యాయమూర్తి జన్మదిన వేడుకలు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ జన్మదిన వేడుకలను శనివారం కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయశాఖ సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి న్యాయమూర్తిని శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఏజీపీ బి.సురేష్ కుమార్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

మానవాళి ప్రగతికి సైన్స్ దోహదం

హుజూర్‌నగర్ : సైన్స్ మానవాళి ప్రగతికి దోహదపడుతుందని జన విజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు పీవీ దుర్గాప్రసాద్ అన్నారు. ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత, బాలికోన్నత, సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో డార్విన్ జీవ పరిణామ సిద్ధాంత ఆవశ్యకతను ఆయన వివరించారు. వేదిక జిల్లా నాయకులు కె.సైదులు, హెచ్‌ఎంలు టి.శ్రీనివాస్, జయప్రద, డి.వెంకటేశ్వర్లు, శైలజ, జనార్దన్‌రెడ్డి, ప్రసాద్, శ్రీనివాస్, జగదీశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతి ఉత్సవాలకు ఆహ్వానం

హుజూర్‌నగర్, మఠంపల్లి : హుజూర్‌నగర్‌లో ఈనెల 21, 22 తేదీల్లో నిర్వహించబోయే సంత్ శ్రీసేవాలాల్ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ గిరిజన సంఘం నాయకులు శనివారం హైదరాబాద్‌లోని జలసౌదాలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రిని గిరిజన సంప్రదాయ తలపాగా చుట్టి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మఠంపల్లి మండల అధ్యక్షుడు భూక్యా మంజీనాయక్, మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్‌నాయక్, కాంగ్రెస్ ఎస్టీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షుడు నవీన్‌నాయక్, నాయకులు మోతీలాల్, భాస్కర్ నాయక్, సేవాలాల్ ఉత్సవ కమిటీ చైర్మన్ తులసీరామ్‌నాయక్, బాబు నాయక్, కృష్ణానాయక్, భీముడునాయక్, సైదులునాయక్, నాగునాయక్, పద్మాబాయి, లక్ష్మీబాయి, వీటీ నాయక్, సైదా, శ్రీను, ప్రేమ్, నాగచైతన్య, నాగేశ్వరరావు, బాలు, కొండా, నాగేందర్, రమేష్, ఈశ్వర్‌నాయక్, బాలాజీ, శివాజీ, మట్టపల్లి, గోవిందు, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని సన్మానిస్తున్న గిరిజన నాయకులు

బీఆర్‌ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడ : తెలంగాణలో బీఆర్‌ఎస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం కోదాడ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో లక్ష్మీపురంనకు చెందిన మాజీ కౌన్సిలర్ భర్త అలవాల వెంకట్ కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మాయమాటలతో మోసపోయి పార్టీని వీడిన నాయకులు, కార్యకర్తలు తిరిగి బీఆర్‌ఎస్‌లోకి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో షేక్. నయీమ్ మామిడి రామారావు, కందుల చంద్రశేఖర్, కర్ల సుందర్‌బాబు, ఇమ్రాన్‌ఖాన్, సంగిశెట్టి గోపాల్, రామకృష్ణ, దొంగరిశ్రీను, అభిధర్ నాయుడు, కృష్ణ, వెంకటనారాయణ, తారపయ్య, నాగయ్య పాల్గొన్నారు.


పార్టీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న బొల్లం మల్లయ్యయాదవ్

ధర్మభిక్షం సేవలు మరువలేనివి

చిలుకూరు : మాజీ ఎంపీ, గీత పనివారల సంఘం మాజీ జాతీయ అధ్యక్షుడు బొమ్మగాని ధర్మభిక్షం గీత వృత్తిదారులకు చేసిన సేవలు మరువలేనివని గీత పనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండా కోటయ్య అన్నారు. శనివారం చిలుకూరు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ధర్మభిక్షం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల్పించి మాట్లాడారు. అనంతరం సీపీఐ సీనియర్ నాయకుడు దొడ్డా నారాయణరావును సన్మానించారు. కార్యక్రమంలో సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శులు సాహెబ్ అలీ, చిలువేరు ఆంజనేయులు, అఖిల పక్ష నాయకులు కస్తూరి సైదులు, షేక్ హుస్సేన్, అలసకాని వెంకటయ్య, బాలేబోయిన రాంబాబు, సుల్తాన్ వెంకటేశ్వర్లు, ముక్కా వీరబాబు, ముక్కా రాములు, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.


చిలుకూరులో ధర్మభిక్షం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

లింగమంతుల జాతరకు అంకురార్పణ

కోదాడ : పట్టణ సమీపంలోని అనంతగిరి రోడ్డులో గల బోడిగుట్టపై లింగమంతులస్వామి జాతరకు శనివారం అంకురార్పణ జరిగింది. ఈ సందర్భంగా స్వామి వారికి.. ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు, యాదవ సంఘం సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఉదయం దేవరపెట్టెను గుట్టమీదకు తీసుకురావడంతో జాతర ప్రారంభమవుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మూడురోజులపాటు జరిగే జాతరలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో పిన్నబోయిన శ్రీనివాస యాదవ్, ఈదుల కృష్ణయ్యయాదవ్, కట్టెబోయిన శ్రీనివాస్, గుండెల సూర్యనారాయణ, చింతల ఉపేందర్, మల్లయ్య, శేఖర్, కొండల్ పాల్గొన్నారు.


ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు

మునగాల : ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బచ్చలకూరి స్వరాజ్యం, సీపీఐ జిల్లా నాయకుడు సీహెచ్.సీతారామ్ డిమాండ్ చేశారు. ఆటో కార్మికుల పట్ల ప్రభుత్వ వైఖరీని నిరసిస్తూ తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్డు వర్కర్స్ ఫెడరేషన్ జేఏసీ సంఘాల పిలుపు మేరకు శనివారం మండల కేంద్రంలోని గణపవరం క్రాస్ రోడ్డులో ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఆటో కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు సంవత్సరానికి రూ.12వేలు అందించాలని కోరారు. వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని, అర్హులైన ఆటో కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, ప్రతి కార్మికుడికి రేషన్‌కార్డు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు షేక్ జానీమియా, నాయకులు కృష్ణ, నారాయణ, ఎం.కరుణాకర్, శ్రీను, దానియేలు, శివ, రాంబాబు, లింగయ్య, జనార్దన్ రెడ్డి, గోపి, కరుణాకర్, సతీష్, లాలు, లింగరాజు, వీరబాబు పాల్గొన్నారు.

నేటి నుంచి చిన్నగట్టు జాతర

- అమరవరంలో లింగమంతులస్వామి ఆలయం వద్ద ఏర్పాట్లు పూర్తి
- 17న స్వామివారికి పూజలు, అభిషేకం
- 18న ప్రభల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాట ప్రదర్శనలు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని అమరవరం గ్రామ శివారులో లింగమంతుల స్వామి (చిన్నగట్టు) జాతర నిర్వహణకు ఆలయ కమిటీ సభ్యులు సర్వం సిద్ధం చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి రంగులు వేసి విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించి ముస్తాబు చేశారు. యాదవుల కుల ఆరాధ్య దైవమైన లింగమంతులస్వామి జాతరను పెద్దగట్టు జాతర మాదిరిగానే ఆదివారం నుంచి మంగళవారం వరకు నిర్వహించనున్నారు. యాదవ కులస్తులతో పాటు గ్రామ ప్రజలంతా కలిసికట్టుగా జాతర జరుపుతారు.

జాతర వివరాలు ఇవీ..

16వ తేదీ సాయంత్రం నుంచి జాతర ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా అదేరోజు రాత్రి 8 గంటలకు యాదవులు ఆయుధాలు, బోనాల గంపలతో ఊరేగింపుగా గట్టు మీదకు చేరుకొని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తారు. 17వ తేదీన సోమవారం తెల్లవారుజామున లింగమంతుల స్వామి ఆలయంలో పూజలు, స్వామివారికి అభిషేకం చేస్తారు. మహిళలు బోనాలు వండి నైవేద్యం సమర్పిస్తారు. ముద్దెరపోలు, మధ్యాహ్నం జాగిలాలు పోయుట, 18న చంద్రపట్నం, గాపుపట్టు కార్యక్రమం నిర్వహిస్తారు. అదేరోజు రాత్రి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రభల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు, పౌరాణిక నాటకం, కోలాటం ప్రదర్శన, క్రీడా పోటీలు, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. జాతరకు ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా, కృష్ణతో పాటు ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు. రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖులు హాజరవుతారని చెప్పారు.


ముస్తాబైన లింగమంతుల స్వామి ఆలయం, ఇన్‌సెట్‌లో స్వామివారు

అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం



మా గ్రామంలో లింగమంతుల స్వామి జాతరకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రూ.25 లక్షలు మంజూరు చేశారు. ఆ నిధులతో ఆలయానికి సదుపాయాలతో పాటు జాతరకు వచ్చే భక్తులకు మౌలిక వసతులను కల్పిస్తున్నాం. దుకాణాలు, ప్రభలు ఏర్పాటు చేసుకునే వారికి, భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూస్తాం. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం.

– మద్దుల కృష్ణ, ఆలయ కమిటీ చైర్మన్